నిపుణ

నమస్తే తెలంగాణ
Telangana Today

# ద్రవ్యోల్బణ నియంత్రణకు ఎంపీసీ..డిపాజిటర్ల రక్షణకు సీఆర్ఆర్

**ఆర్‌బీఐ తొలి ద్వైమాసిక పరపతి విధాన సమీక్ష - 2024-25**

- ప్రకటించిన తేదీ - 2024, ఏప్రిల్ 5 (ఏప్రిల్ 3-5 వరకు జరిగింది)
- ఎలాంటి మార్పు లేకుండా 6.5 శాతం వద్ద రెపోరేటును కొనసాగింపు
- రెపోరేటును ఎలాంటి మార్పు లేకుండా ఉంచడం ఇది వరుసగా ఏడోసారి.
- 2023, ఫిబ్రవరి నుంచి కీలక రేట్లను ఆర్‌బీఐ యధాతథంగా కొనసాగిస్తుంది

**రెపోరేటు మార్చకుండా ఉండటానికి ఆర్‌బీఐ చెప్పిన కారణం**

- 2024 ఏప్రిల్, జూన్ మధ్య సాధారణానికి మించి ఉష్ణోగ్రతలు ఉండొచ్చన్న వాతావరణ శాఖ (IMD) అంచనాల నేపథ్యంలో ఆహార ద్రవ్యోల్బణంపై ఆందోళనలు, కీలక రేట్లలో ఎలాంటి మార్పులు లేకపోవడం వల్ల గృహ, వాహన రుణాల EMIలు మరికొన్నాళ్లు స్థిరంగా కొనసాగవచ్చు.
- ప్రస్తుతం రెపోరేటును అలాగే కొనసాగించాలనే ప్రతిపాదన విషయంలో ఎంపీసీ (మానిటరింగ్ పాలసీ కమిటీ)లోని ఆరుగురు సభ్యుల్లో ఐదుగురు అనుకూలంగా, ఒకరు ప్రతికూలంగా వ్యవహరించారు.
- 2024-25 ఆర్థిక సంవత్సరంలో వృద్ధిరేటు 7 శాతంగా ఉంటుందని ప్రకటించి (యధాతథంగా) దీనికి కారణం సాధారణ వర్షపాతం అంచనాలు, ద్రవ్యోల్బణం ఒత్తిళ్లు తగ్గడం, తయారీ, సేవా రంగాలు స్థిరంగా రాణిస్తుండటాన్ని దృష్టిలో పెట్టుకోవడం
- 2024-25 ఆర్థిక సంవత్సరంలో
  Q1 (మొదటి త్రైమాసికం)లో 7.1 శాతం
  Q2 (రెండో త్రైమాసికం)లో 6.9 శాతం
- 2023 - 24 - 7.6 శాతం
  Q3 (మూడో త్రైమాసికం)లో 7 శాతం
  Q4 (నాలుగో త్రైమాసికం)లో 7 శాతం వృద్ధి రేటు ఉంటుందని ఆర్‌బీఐ అంచనా వేసింది.
- 2024-25 ద్రవ్యోల్బణ అంచనాను 4.5 శాతం వద్ద యధాతథంగా ఉంచింది.
  **Q1 - 4.9%  Q2 - 4.6%**
  **Q3 - 3.8%  Q4 - 4.7%**
- 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఫారిన్ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్ల (FPI) ప్రవాహం 41.6 బిలియన్ డాలర్లు ఇది 2014-15 తర్వాత అత్యధికం
- 2024, మార్చి 29 నాటికి విదేశీ మారకపు నిల్వలు 645.6 బిలియన్ డాలర్లుగా ఉంది. ఇందులో బంగారం విలువ 51.487 బిలియన్ డాలర్లుగా ఉంది.
- ప్రభుత్వ సెక్యూరిటీస్ లేదా ప్రభుత్వ బాండ్ల మార్కెట్‌ల్లో రిటైల్ మదుపుదార్లు పాల్గొనేలా వీలు కల్పించేందుకు ఒక మొబైల్ యాప్‌ను ఆర్‌బీఐ తీసుకురానుంది. దీని ద్వారా బాండ్ల కొనుగోలు, విక్రయాలు నిర్వహించవచ్చు.
- ఇంటర్నేషనల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ సెంటర్ (IFSC)లో సార్వభౌమ హరిత బాండ్లు (Sovereign Green bonds) ట్రేడింగ్‌కు RBI అనుమతి.
- యూపీఐ ద్వారా బ్యాంకుల్లో నగదు జమ చేసే సదుపాయం త్వరలో అందుబాటులోకి తేనున్నది.
- థర్డ్‌పార్టీ యూపీఐ అప్లికేషన్ల ద్వారా ప్రీపెయిడ్ పేమెంట్ ఇన్‌స్ట్రుమెంట్స్ (పీపీఐ) అనుసంధానానికి అనుమతి ఇవ్వాలని ఆర్‌బీఐ నిర్ణయించింది.
- సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీ (సీబీడీసీ) వ్యాలెట్లను అందించేందుకు బ్యాంకింగేతర పేమెంట్ సిస్టం ఆపరేటర్లకు అనుమతి.
- ప్రవాసులు పంపిస్తున్న డబ్బులు అధికంగా పొందుతున్న దేశాల్లో భారత్ అగ్రగామిగా ఉంది.
- బ్యాంకుల కోసం మరికొద్ది రోజుల్లో ఎల్‌సీఆర్ ఫ్రేమ్‌వర్క్ ముసాయిదాను విడుదల చేయనున్నది (Liquidity Coverage Ratio).
- స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులన్నింటికి రూపాయి వడ్డీ రేటు ఉత్పాదక ఉత్పత్తుల్లో వ్యవహరించడం.
- ఆర్‌బీఐ తదుపరి ద్వైపాక్షిక పరపతి విధాన సమీక్ష 2024, జూన్ 5-7 మధ్య జరగనుంది.

**ఆర్‌బీఐ ప్రస్తుత రేట్లు**

- రెపోరేటు - **6.50 శాతం**
- స్టాండింగ్ డిపాజిట్ ఫెసిలిటీ రేటు (ఎస్‌డీఎఫ్) - **6.25 శాతం**
- మార్జినల్ స్టాండింగ్ ఫెసిలిటీ రేటు (ఎమ్ఎస్ఎఫ్) - **6.75 శాతం**
- బ్యాంక్ రేటు - **6.75 శాతం**
- రివర్స్ రెపో రేటు - **3.35 శాతం**
- నగదు నిల్వల నిష్పత్తి - **4.50 శాతం**
- ఎస్ఎల్ఆర్ - **18.00 శాతం**

**రెపోరేటు**

- ఆర్‌బీఐ వద్ద వాణిజ్య బ్యాంకులు తీసుకున్న రుణాలపై ఆర్‌బీఐ వసూలు చేసే రేటు - దీన్నే స్వల్పకాలిక వడ్డీ రేటు అంటారు.
- దేశంలో ఆర్థిక పరిస్థితి ఎలా ఉంటుందనే విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ రెపోరేటును నిర్ణయిస్తారు.
- రెపోరేటును తగ్గిస్తే వాణిజ్య బ్యాంకులకు తక్కువకే రుణాలు వస్తాయి. ఈ ప్రభావంతో కంపెనీలకు, వ్యక్తులకు రుణాల వడ్డీరేటును వాణిజ్య బ్యాంకులు తగ్గించే అవకాశం ఉంటుంది.

**RePo - Repurchase option or Repurchase Agreement**

**ఎఫ్‌పీఐ** - విదేశీ ఆర్థిక వ్యవస్థలో పెట్టుబడి పెట్టడానికి ఒక సాధారణ మార్గం.

- ఒక దేశం నుంచి పెట్టుబడిదారులు మరో దేశంలో ఆర్థిక ఆస్తులు లేదా సెక్యూరిటీలను కొనుగోలు చేయడానికి ఒక మార్గం.
- ఈ పెట్టుబడుల్లో స్టాక్‌లు, బాండ్‌లు, మ్యూచువల్ ఫండ్‌లు మొదలైనవి ఉంటాయి.
- ఎఫ్‌పీఐలు కంపెనీ ఆస్తులపై పెట్టుబడిదారునికి నియంత్రణ ఇవ్వని పరోక్ష పెట్టుబడులు.

**పీపీఐ - ప్రీపెయిడ్ పేమెంట్ ఇన్‌స్ట్రుమెంట్స్**

- ఇవి డిజిటల్ చెల్లింపు పరిష్కారాలు, ఇవి ఎలక్ట్రానిక్‌గా డబ్బును నిల్వ చేయడానికి, వస్తువులు, సేవలను కొనుగోలు చేయడానికి వినియోగదారులకు అనుమతిస్తాయి.

**ఎల్‌సీఆర్ - లిక్విడిటీ కవరేజ్ రేషియో**

- ఎల్‌సీఆర్ ఫ్రేమ్‌వర్క్ కింద ఉన్న బ్యాంకులు వచ్చే 30 రోజుల్లో ఆశించిన నికర నగదు ప్రవాహాలను కవర్ చేయడానికి అధిక-నాణ్యత ద్రవ్య ఆస్తుల స్టాక్‌ను తప్పనిసరిగా నిర్వహించాలి. ఒత్తిడి నిర్మూలన కోసం.
- దీన్ని బాసెల్ కమిటీ ప్రతిపాదించింది.

**ఎస్‌డీఎఫ్ - స్టాండింగ్ డిపాజిట్ ఫెసిలిటీ**

- ఇది లిక్విడిటీ విండో, దీని ద్వారా బ్యాంకులు తమ అదనపు లిక్విడిటీని దాంతో ఉంచుకొనే అవకాశాన్ని ఆర్‌బీఐ అందిస్తుంది.
- ఇది రెపోరేటు కంటే 25 బేసిస్ పాయింట్లు తక్కువ కలిగి ఉంటుంది.
- దీన్ని 2022, ఏప్రిల్ 8 నుంచి అమలు చేస్తున్నారు
- ఆర్థిక వ్యవస్థలో రూ.8.5 లక్షల కోట్ల అదనపు లిక్విడిటీని తగ్గించడం, ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడం దీని ఉద్దేశం.




- 2018లో ఆర్‌బీఐ చట్టం, 1934లోని సెక్షన్ 17ను సవరించడం ద్వారా ఎస్‌డీఎఫ్‌ను ప్రవేశ పెట్టే అధికారం ఆర్‌బీఐకి వచ్చింది.
- ఎస్‌డీఎఫ్ ఆర్థిక స్థిరత్వ సాధనం.

**ఎమ్ఎస్ఎఫ్ - మార్జినల్ స్టాండింగ్ ఫెసిలిటీ**

- ఇది బ్యాంకులు ఆమోదించిన ప్రభుత్వ సెక్యూరిటీలపై ఆర్‌బీఐ నుంచి అప్పటికప్పుడు తీసుకొనే రేటు.
- దీన్ని 2011లో ప్రవేశపెట్టారు.
- ఎమ్ఎస్ఎఫ్ రేటు రెపోరేటు కంటే ఎక్కువ ఉంటుంది.

**బ్యాంక్ రేటు**

- దేశీయ బ్యాంకులకు రుణాలు ఇచ్చే సమయంలో కేంద్ర బ్యాంక్ విధించే కనీస వడ్డీ రేటును బ్యాంక్ రేటు అంటారు.
- బ్యాంక్ రేటు పెరిగితే వాణిజ్య బ్యాంకుల రుణ ఖర్చులు పెరుగుతాయి, ఇది మార్కెట్లో ద్రవ్య సరఫరాను తగ్గిస్తుంది.

**రివర్స్ రెపోరేటు**

- బ్యాంకుల వద్ద ఉన్న డబ్బును ఆర్‌బీఐకి రుణాలుగా ఇవ్వవచ్చు. అలా ఇచ్చే రుణాలకు ఆర్‌బీఐ బ్యాంకులకు చెల్లించే వడ్డీరేటు ఇది.
- ఇది రెపోరేటు కంటే తక్కువగా ఉంటుంది.
- మార్కెట్లో స్థిరత్వం లేనప్పుడు బ్యాంకులు తమ అదనపు డబ్బును ఆర్‌బీఐ వద్ద ఉంచి తక్కువైనా సరే స్థిర వడ్డీ ఆదాయాన్ని పొందేందుకు ఆసక్తి చూపిస్తాయి.
- ఇది ద్రవ్య సరఫరాను నియంత్రించడానికి ఉపయోగపడుతుంది.

**SLR - Statuatory Liquidity Ratio**
(చట్టబద్ధ ద్రవ్య నిష్పత్తి)

- వాణిజ్య బ్యాంకులు తాము సేకరించిన డిపాజిట్లలో నిర్దిష్ట మొత్తాన్ని బంగారం తదితర విలువైన లోహాలు, ఇంకా ప్రభుత్వ బాండ్ల రూపంలో ఉంచాలి.
- ఎస్ఎల్ఆర్ ద్వారా డిపాజిటర్ల సొమ్ముకు ఆర్‌బీఐ భద్రతనిస్తుంది.
- ఎస్ఎల్ఆర్ బ్యాంకుల నియంత్రణ చట్టం, 1949లో సెక్షన్ 24 (2ఎ) ద్వారా నిర్దేశించారు.

**నగదు నిల్వల నిష్పత్తి (సీఆర్ఆర్ - క్యాష్ రిజర్వ్ రేషియో)**

- ప్రతి వాణిజ్య బ్యాంకు తాను ప్రజల నుంచి వసూలు చేసే డిపాజిట్లలో కొంత భాగాన్ని రిజర్వ్ బ్యాంక్ వద్ద జమచేయాలి. దీన్నే సీఆర్ఆర్ అంటారు.
- డిపాజిటర్ల రక్షణ కోసం దీన్ని ప్రారంభించారు.
- సీఆర్ఆర్‌కి ఆర్‌బీఐ ఎలాంటి వడ్డీ చెల్లించదు.
- సీఆర్ఆర్‌కి బ్యాంకులు రుణాలు ఇవ్వడానికి మధ్య విలోమానుపాతం ఉంటుంది.
- సీఆర్ఆర్ పెరిగితే బ్యాంకుల రుణాల సామర్థ్యం తగ్గుతుంది. సీఆర్ఆర్ తగ్గితే బ్యాంకుల రుణాల సామర్థ్యం పెరుగుతుంది.

**ద్రవ్య విధాన కమిటీ (ఎంపీసీ- మానిటరీ పాలసీ కమిటీ )**

- భారతీయ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చట్టం, 1934ను ఆర్థిక చట్టం 2016 ద్వారా సవరించి, ద్రవ్య విధాన కమిటీకి చట్టబద్ధమైన, సంస్థాగతమైన ఫ్రేమ్‌వర్క్‌ను అందించడానికి, ధరల స్థిరత్వాన్ని కొనసాగించడాన్ని వృద్ధి లక్ష్యాన్ని దృష్టిలో ఉంచుకొని అధికారులు ఇచ్చారు.
- ద్రవ్యోల్బణాన్ని నిర్దేశిత లక్ష్యస్థాయిలో నియంత్రించేందుకు బెంచ్‌మార్క్ పాలసీ రేటు (రెపోరేటు)ను నియంత్రించే బాధ్యతను ఎంపీసీకి అప్పగించారు.
- ఎంపీసీ సమావేశాలు సంవత్సరానికి కనీసం నాలుగుసార్లు నిర్వహించి, సమావేశం తర్వాత తన నిర్ణయాలను ప్రచురిస్తుంది.
- ఎంపీసీలో ఆరుగురు సభ్యులు ఉంటారు.
- ఆరుగురు సభ్యుల్లో ముగ్గురు భారతీయ రిజర్వ్ బ్యాంక్ నుంచి మరో ముగ్గురిని కేంద్ర ప్రభుత్వం నియమిస్తుంది.
- ఎంపీసీని భారతీయ రిజర్వ్‌బ్యాంక్ చట్టం, 1934లోని సెక్షన్ 45ZB ప్రకారం ఏర్పాటు చేసి, అధికారాలు ఇచ్చారు.
- ఎంపీసీని 2016, సెప్టెంబర్ 29న కేంద్ర ప్రభుత్వం గెజెట్ ద్వారా ఏర్పాటు చేసింది.
- చైర్‌పర్సన్ - **ఆర్‌బీఐ గవర్నర్**
- ఆర్‌బీఐ డిప్యూటీ గవర్నర్, ఆర్‌బీఐ కేంద్ర బోర్డ్ నుంచి ఒకరు సభ్యులుగా ఉంటారు.
- కేంద్రప్రభుత్వం నియమించిన సభ్యులు నాలుగు సంవత్సరాలు కొనసాగుతారు.

**ఎంపీసీలో ప్రస్తుతం ఉన్నవారు**

1. శక్తి కాంత దాస్  2. మైఖేల్ దేబబ్రత పాత్ర
3. రాజీవ్ రంజన్  4. అషిమా గోయల్
5. శశాంక భీడె  6. జయంత్ వర్మ

- సమావేశాల్లో నిర్ణయాలపై ఓటింగ్ నిర్వహించినప్పుడు 3:3 అంటే సమానమైనప్పుడు చైర్‌పర్సన్ నిర్ణాయక ఓటు హక్కు కలిగి ఉంటారు.
- ఎంపీసీని ఏర్పాటు చేయాలని కింది కమిటీలు ప్రతిపాదించాయి
  1. వై.వీ రెడ్డి కమిటీ (2002)
  2. తారాపోర్ కమిటీ (2006)
  3. పెర్సీ మిస్త్రీ కమిటీ (2007)
  4. రఘురాం రాజన్ కమిటీ (2009)
  5. ఉర్జిత్ పటేల్ కమిటీ (2013)

**భారతీయ రిజర్వ్ బ్యాంక్**

- భారతీయ ఆర్థిక వ్యవస్థపై ఏర్పాటు చేసిన హిల్టన్ యంగ్ కమిషన్ (1926) సూచనల మేరకు ఆర్‌బీఐను ఏర్పాటు చేశారు.
- హిల్టన్ యంగ్ కమిషన్‌ను రాయల్ కమిషన్ అని పిలుస్తారు.
- ఆర్‌బీఐ ఏర్పాటు - **1935, ఏప్రిల్ 1**
- దీన్ని ఆర్‌బీఐ చట్టం, 1934 ప్రకారం ఏర్పాటు చేశారు.
- ప్రారంభంలో దీని ప్రధాన కార్యాలయం కోల్‌కతాలో నెలకొల్పారు. 1937 నుంచి శాశ్వతంగా ముంబయికి మార్చారు.
- ప్రారంభ పెట్టుబడి - **రూ. 5 కోట్లు (ఒక్కొక్క షేరు విలువ రూ.100లతో మొత్తం 5 లక్షల షేర్లు విడుదల చేశారు)**
- మొదటి గవర్నర్ - **సర్ ఓస్ బర్న్ స్మిత్ (1935 - 1937)**
- మొదటి భారతీయ గవర్నర్ - **సర్ సీ.డీ. దేశ్‌ముఖ్ (1943 - 1949)**
- ఎక్కువ కాలం గవర్నర్‌గా పనిచేసింది - **సర్ బెనగళ్ రామారావ్ (1949-1957) - 7 సం.రాల 197 రోజులు**
- తక్కువ కాలం గవర్నర్‌గా పనిచేసింది - **అమితవ్ ఘోష్ (1985) - 20 రోజులు**
- ప్రస్తుత గవర్నర్ - **శక్తికాంత దాస్ (25వ గవర్నర్) (2018 డిసెంబర్ 12 నుంచి)**
- రూ. 500, 1000 నోట్లను రద్దు చేసినప్పటి గవర్నర్ - **ఉర్జిత్ పటేల్**
- 1991లో ఆర్థిక సంస్కరణలు చేపట్టిన గవర్నర్ - **ఎస్. వెంకట్రామన్**
- ఆర్‌బీఐకి సాధారణంగా ఒక గవర్నర్ & నలుగురు డిప్యూటీ గవర్నర్లు ఉంటారు.
- పదవీ కాలం 3 సంవత్సరాలు, వీరి కాలం పొడిగించవచ్చు.

**ప్రస్తుత గవర్నర్ & డిప్యూటీ గవర్నర్లు**

- శక్తికాంత దాస్ (గవర్నర్)
- ఎం.డీ పాత్ర, ఎం. రాజేశ్వరరావు, టి. రవి శంకర్, జే స్వామినాథన్ (డిప్యూటీ గవర్నర్లు)

**ఆర్‌బీఐ - భారతీయ కేంద్ర బ్యాంక్**

**ఆర్‌బీఐ విధులు**

- ద్రవ్య అధికారం
- ఆర్థిక వ్యవస్థ నియంత్రణ, పర్యవేక్షణ
- విదేశీ మారక ద్రవ్య నిర్వహణ
- కరెన్సీ విడుదల
- జాతీయ లక్ష్యాల అభివృద్ధిలో పాత్ర
- చెల్లింపులు, సెటిల్‌మెంట్ వ్యవస్థల పర్యవేక్షణ, నియంత్రణ
- బ్యాంకర్స్ బ్యాంక్
- బ్యాంకర్ టు గవర్నమెంట్
- లెండర్ టు లాస్ట్ రిసార్ట్
- రుణ నిర్వహణ
- భారతీయ రిజర్వ్ బ్యాంక్‌కు 33 చోట్ల కార్యాలయాలున్నాయి.
- ఆర్‌బీఐ 5 ట్రైనింగ్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ కలిగి ఉంది.

1. ఆర్‌బీఐ అకాడమీ - **ముంబయి**
2. కాలేజ్ ఆఫ్ అగ్రికల్చరల్ బ్యాంకింగ్ - **పుణె**
3. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ కాలేజీ - **చెన్నై**
4. కాలేజ్ ఆఫ్ సూపర్‌వైజర్స్ - **ముంబయి**
5. ఇన్‌స్టిట్యూట్ ఫర్ డెవలప్‌మెంట్ అండ్ రీసెర్చ్ ఇన్ బ్యాంకింగ్ టెక్నాలజీ (IDRST) - హైదరాబాద్ (1966)

**ఆర్‌బీఐ నుంచి నిధులు అందుకొంటున్న సంస్థలు**

1. Centre for Advanced Financial Research and Training (CAFRAL)
2. Indira Gandhi Institute of Development Research (IGIDR)
3. Indian Institute of Bank Management (IIBM) - Guwahati
4. National Institute of Bank Management (NIBM)- pune

**తాన్న రవి**
ఫ్యాకల్టీ
ఏకేఆర్ స్టడీసర్కిల్
వికారాబాద్
91107 62187



## విద్య, ఉద్యోగ సమాచారం

### ఎన్ఐఎన్‌లో...

**హైదరాబాద్‌లోని ఐసీఎంఆర్-నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్‌లో తాత్కాలిక ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 5
- **పోస్టులు:** ప్రాజెక్ట్ అసిస్టెంట్, జూనియర్ మెడికల్ ఆఫీసర్, సీనియర్ రీసెర్చ్ ఫెలో తదితరాలు
- **అర్హతలు,** ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- **దరఖాస్తు:** ఈ-మెయిల్ ద్వారా
- **చివరితేదీ:** ఏప్రిల్ 24
- **వెబ్‌సైట్:** https://www.nin.res.in

### ఏఆర్ఐలో..

**ఎంఏసీఎస్- అగార్కర్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఏఆర్ఐ)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 4
- **పోస్టులు:** ప్రైవేట్ సెక్రటరీ, గ్రేడ్-2 స్టెనోగ్రాఫర్
- **నోట్:** ఈ పోస్టులను డిప్యుటేషన్/ రెగ్యులర్ ప్రాతిపదికన భర్తీ చేయనున్నారు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** మే 6
- **వెబ్‌సైట్:** https://aripune.org/jobs

### ఐకార్-ఏఐఈఈఏ (పీజీ)

**వ్యవసాయ సంబంధ పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్ - ఆల్ ఇండియా ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ ఫర్ అడ్మిషన్ (ఐకార్-ఏఐఈఈఏ) నోటిఫికేషన్ విడుదలైంది.**

- **ఎంట్రన్స్ పేరు:** ఐకార్-ఏఐఈఈఏ- 2024
- **విభాగాలు:** ప్లాంట్ బయోటెక్నాలజీ, ఫిజికల్ సైన్స్, ఎంటమాలజీ అండ్ నెమటాలజీ, ఆగ్రోనమీ తదితరాలు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** మే 11
- **వెబ్‌సైట్:** https://exams.nta.ac.in/ICAR/

### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

**పోటీ పరీక్షల ప్రత్యేకం**

- కరెంట్ అఫైర్స్, ఇంగ్లిష్ గ్రామర్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# పుట్టగానే శిశువు ఏడవటం అనేది ఏ వికాస నియమం?

**సైకాలజీ టెట్ ప్రత్యేకం**



1. **ప్రారంభంలో శిశువు వర్ణమాల చార్టు మీద 'అ, ల, ట, త' లాంటి అక్షరాలను ఒకేలా పోల్చి చూసుకునే కాలగమనంలో అవి వేర్వేరు అని గమనించాడు. ఇది ఏ వికాస నియమం?**
   1) వికాసం జటిలం నుంచి సరళానికి ప్రయాణం
   2) వికాసం సాధారణం నుంచి నిర్దిష్టానికి ప్రయాణం
   3) వికాసం నేర్చుకుంటే వృద్ధి చెందుతుంది
   4) వికాసం ప్రాగుక్తీకరణం
2. **పూర్వ బాల్య దశలో ఎంతో చురుకుగా ఆడుకునే శిశువు వృద్ధాప్య దశలో చైతన్య విహీనుడు అవుతున్నాడు. ఇది ఏ వికాస నియమం?**
   1) వికాసంలో వైయక్తిక భేదాలు ఉంటాయి
   2) వికాసం నిరంతరం కొనసాగుతుంది
   3) లయ వికాస నియమం
   4) కచ్చితమైన దిశగా వికాసం కొనసాగుతుంది
3. **ఎంఏ తెలుగు చదువుతున్న ఒక విద్యార్థి మిగిలిన విద్యార్థుల కంటే వేగంగా పద్యాల్లోని ఛందస్సును గమనిస్తున్నాడు. దీనికి గాను 10వ తరగతిలో అతడి తెలుగు మాస్టారు చేయించిన సాధనే కారణం. దీనిలో దాగిన వికాస నియమం?**
   1) వికాసం కచ్చిత నమూనాను పాటిస్తుంది
   2) ఇది ఒక పరస్పర చర్య
   3) సెకండరీ వికాస నియమం
   4) వికాసం సంచితమైనది
4. **శిశువులో పెద్ద కండరాలపై మొదట అదుపు ఏర్పడి క్రమంగా చేతి, వేలి కండరాల లాంటి చిన్న కండరాలపై అదుపు వస్తుంది. ఇది ఏ వికాస నియమం?**
   1) వికాసం కచ్చిత దిశగా ప్రయాణిస్తుంది
   2) నిర్దిష్టం వైపు వికాసం ప్రయాణిస్తుంది
   3) సాధారణం వైపు వికాసం ప్రయాణిస్తుంది
   4) వికాస ప్రకటనలో వైయక్తిక భేదాలుంటాయి
5. **సిగ్గు, వ్యాకులత అనే ఈ ఉద్వేగాలు 5వ సంవత్సరంలో హఠాత్తుగా వచ్చినట్లు అనిపిస్తాయి. అయితే అవి అంతకుముందు 6వ నెలలోనే ఏర్పడిన భయం అనే ఉద్వేగంలో అంతర్గతంగా ఉంటాయి, ఇది ఏ వికాస నియమం?**
   1) వికాసం పరస్పర చర్య
   2) వికాసాలు పరస్పర సంబంధం
   3) వికాసం సంచితం
   4) వికాసం ప్రాగుక్తీకరణం
6. **ఉత్తేజంతో ప్రారంభమైన ఉద్వేగ వికాసం జీవిత కాలం పాటు వివిధ రకాలుగా ప్రకటించబడుతూనే ఉంటుంది. ఇది ఏ నియమం?**
   1) వికాసం సాధారణం నుంచి నిర్దిష్టం
   2) జటిలం నుంచి సరళం
   3) అన్ని దశల్లో ఒకేలా ఉండదు
   4) వికాసం అవిరళమైనది
7. **'వికాసం నిరంతరం కొనసాగుతూనే ఉంటుంది' అనే మాటను ఎలా చెప్పవచ్చు?**
   1) వికాసం క్రమానుగతం
   2) వికాసం పరస్పర చర్య
   3) వికాసం ప్రాగుక్తీకరణం
   4) వికాసం అవిరళం లేదా అవిచ్ఛిన్నం
8. **ప్రస్తుత స్థితిని బట్టి భవిష్యత్తులో జరిగే వికాస వేగాన్ని అంచనా వేయడం?**
   1) వికాసం ప్రాగుక్తీకరణ
   2) వికాసం సంచితం
   3) వికాసం నిర్దిష్ట పోకడలు పాటిస్తుంది
   4) కచ్చిత నమూనాను పాటిస్తుంది
9. **ప్రస్తుత వికాస లక్షణాలు గత అనుభవాల నుంచి పొందినవి?**
   1) వికాసం ప్రాగుక్తీకరణం
   2) వికాసం సంచితం
   3) నిర్దిష్ట పోకడలను పాటిస్తుంది
   4) వికాసం కచ్చిత నమూనాను పాటిస్తుంది
10. **సహజ సామర్థ్యం అంటే పుట్టుకతో ఉన్న సామర్థ్యం శిక్షణ వల్ల వృద్ధి చెందడం దేన్ని తెలిపే వికాస నియమం?**
    1) వికాసం పరస్పర చర్య
    2) వికాసాలు పరస్పర ఆధారితాలు (పరస్పర సంబంధం)
    3) వికాసం క్రమానుగతం
    4) వికాసం ప్రాగుక్తీకరణం
11. **జన్యు కారణాల వల్ల మెదడు పెరుగుదలలో జరిగిన వైఫల్యం వల్ల ఆలోచనా శక్తి తగ్గడమే కాకుండా ఉద్వేగ ప్రకటనలో కూడా అసమతుల్యత చూపిస్తున్నాడు. ఇది ఏ వికాస నియమం?**
    1) వికాసంపై అనువంశికత, పరిసరాల ప్రభావం
    2) వికాసాలు పరస్పర సంబంధం
    3) వికాసం అవిచ్ఛిన్నం
    4) లయ వికాసం నియమం
12. **'లోకో భిన్నరుచి' అనే సామెత ప్రకారం అలవాట్లు, అభిరుచులు అనేవి వ్యక్తిగతం.. ఇది?**
    1) వికాసంలో వ్యక్తిగత భేదాలు ఉంటాయి
    2) వైయక్తిక సామర్థ్యాలు
    3) పరస్పర వికాస భేదాలు
    4) సంచిత వికాస ప్రక్రియ
13. **'పాడుతా తీయగా' కార్యక్రమానికి 6 సం.ల వయస్సులోనే పాల్గొన్న ఒక బాలిక (పరిపక్వత లేని) స్వరపరిణతి లేనప్పటికీ స్వర విచక్షణను గమనించి భవిష్యత్తులో గొప్ప గాయనిగా మారతావు' అని బాలు పొగడటం అనేది?**
    1) వికాసం పరికల్పనం
    2) వికాసం ప్రాగుక్తీకరణం
    3) వికాసం అనిశ్చితం
    4) వికాసం అసాధారణం
14. **తొలి దశలో అంకె భావన, సంఖ్య భావన మాత్రమే తెలిసిన శిశువు ఉన్నత చదువు చేరేసరికి గణిత సిద్ధాంతాలను నిరూపించడం అనేది?**
    1) సాధారణం నుంచి నిర్దిష్టం
    2) సంచితం నుంచి అసంచితం
    3) ప్రత్యేకం నుంచి సాధారణం
    4) సరళం నుంచి సంక్లిష్టం
15. **ప్రారంభంలో స్వర్ణకారుడు అసలు, నకిలీ (బంగారాన్ని) జాతి రత్నాలను గుర్తించలేకపోయాడు. వాటికి గల విశిష్ట లక్షణాలను బట్టి అనుభవంతో తెలుసుకున్నాడు.. ఇది ?**
    1) వికాసం సాధారణ వైపు ప్రయాణిస్తుంది
    2) వికాసం జటిలం వైపు ప్రయాణిస్తుంది
    3) వికాసం నిర్దిష్టం వైపు ప్రయాణిస్తుంది
    4) వికాసం సరళం వైపు ప్రయాణిస్తుంది
16. **సంగీ స్వరాలు అయిన 'స-రి-గ-మ-ప-ద-ని-స'లను ఆరోహణ క్రమంలో స్వరస్థాయిని పెంచుతూ నేర్చుకోవడం అనేది కింది ఏ నియమం?**
    1) వికాసం కచ్చిత దిశ పాటిస్తుంది
    2) వికాసం కచ్చిత నమూనాను పాటిస్తుంది
    3) సుచిత నియమాన్ని పాటిస్తుంది
    4) నిర్దిష్టం వైపు ప్రయాణిస్తుంది
17. **కింది వాటిలో వైయక్తిక భేదాలను బలపరచని ఉదాహరణ, ఈ వికాసంలో వైయక్తిక భేదాలు ఉంటాయి' అనే నియమాన్ని బలపరచని ఉదాహరణ?**
    1) త్రికోణమితి పాఠ్యాంశాన్ని ఇద్దరు ఉపాధ్యాయులు భిన్న విధానాలతో బోధించటం
    2) 10వ తరగతిలో త్రికోణమితిపై సాధించిన పట్టు కంటే ఇంటర్ విద్యలో ఎక్కువ మెలకువలు నేర్చుకోవడం
    3) పోటీ పరీక్షల్లో త్రికోణమితిపై వచ్చిన ప్రశ్నలకు ఇద్దరు విద్యార్థులు భిన్న విధానాల్లో సమాధానాలు సాధించటం
    4) ఇద్దరు విద్యార్థుల్లో ఒకరికి గణితం, మరొకరికి ఫిజిక్స్‌పై ఇష్టం ఏర్పడటం
18. **కింది వాటిలో సరికాని వాక్యం?**
    1) తల్లి గర్భంలో శిశువులో జరిగే పెరుగుదల శిరోపాదాభిముఖం (మొదట తల ఏర్పడటం)
    2) అంగుళీ నైపుణ్యాలు వృద్ధి చెందడం 'సమీప దూరస్థ నియమం'
    3) అన్ని మొక్కలు ఒకేలా కనిపించినా ఔషధ మొక్కకు కలుపు మొక్కకు తేడాను గుర్తించటం 'సాధారణం నుంచి నిర్దిష్ట నియమం'
    4) భవిష్యత్తులో జరగబోయేదాని నుంచి గత అనుభవాన్ని గుర్తించేదే సంచిత నియమం
19. **వికాసం కచ్చిత నమూనాకు సంబంధించని వాక్యం?**
    1) ప్రాక్ భాష, ముద్దు పలుకుల తర్వాతే అర్థవంత పదాలు వినియోగించటం
    2) సంకలనం, వ్యవకలనం రావాలంటే అంకె భావన, సంఖ్య భావన తెలవాల్సిందే
    3) కొత్త దంతాల ఆవిర్భావం పాత దంతాల స్థానంలో జరగటం
    4) చతురస్రం గీసే శిశువు దానికంటే ముందుగా వృత్తం, త్రిభుజాలను గీయడం నేర్వాల్సిందే
20. **పుట్టగానే శిశువు ఏడవటం అనేది ఏ వికాస నియమం?**
    1) వికాసం అవిచ్ఛిన్నం
    2) వికాసం క్రమానుగతం
    3) వికాసం కచ్చిత దిశగా సాగుతుంది
    4) ఇది ఒక సహజాత ప్రక్రియ

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1. 2 | 2. 3 | 3. 4 | 4.1 |
| 5. 3 | 6. 4 | 7. 4 | 8.1 |
| 9. 2 | 10. 1 | 11. 2 | 12.1 |
| 13. 2 | 14. 4 | 15. 3 | 16.2 |
| 17. 2 | 18. 4 | 19. 3 | 20.4 |

1. **కింది వాటిలో కేవలం శారీరక మార్పు కానిది?**
   1) పెరుగుదల  2) పరిపక్వత
   3) వికాసం  4) 2, 3
2. **సంసిద్ధత అనే పదం ఏ ప్రక్రియకు సంబంధించినది?**
   1) శారీరక  2) మానసిక
   3) పై రెండు  4) ఏదీకాదు
3. **పరిపక్వత అనేది ఏ అంశానికి సంబంధించినది?**
   1) శారీరక  2) మానసిక
   3) పై రెండు  4) ఏదీకాదు
4. **'సంసిద్ధత అనేది ఒక మానసిక విన్యాసం' అని రుజువైన అభ్యసన సిద్ధాంతం?**
   1) శాస్త్రీయ  2) కార్యసాధక
   3) యత్నదోష  4) గెస్టాల్ట్
5. **సంసిద్ధతను పాఠ్యపథక సోపానంలో ఎన్నో సోపానంగా, ఎవరు తెలిపారు?**
   1) 2వ, హెర్బర్ట్  2) 1వ, థారన్‌డైక్
   3) 1వ, హెర్బర్ట్  4) 2వ, థారన్‌డైక్
6. **ఎనిమిది సంవత్సరాలు వచ్చిన ఒక శిశువు తోటి విద్యార్థులతో పరుగు పందెంలో పాల్గొనడానికి అయిష్టత చూపిస్తున్నాడు. అయితే ఇతడికి?**
   1) పరిపక్వత లేనట్టు
   2) పరిపక్వత ఉన్నట్టు
   3) సంసిద్ధత లేనట్టు
   4) సంసిద్ధత ఉన్నట్టు
7. **నాలుగు సంవత్సరాల శిశువు సంకలనం, వ్యవకలనం నేర్చుకోవడంలో ఇబ్బంది పడుతున్నాడు, కారణం అతనిలో..?**
   1) పరిపక్వత లోపం
   2) సంసిద్ధత లోపం
   3) వికాస లోపం
   4) పెరుగుదల లోపం
8. **యవ్వన దశలో బీజ గ్రంథులు పని చేయడం అనేది ఏ కారకం?**
   1) పరిపక్వత  2) వికాసం
   3) పెరుగుదల  4) సంసిద్ధత
9. **వికాసం కింది వాటిలో ఏ అంశానికి చెందినది?**
   1) శారీరక  2) మానసిక
   3) పై రెండు
   4) భౌతిక, మానసిక, ఉద్వేగ, సాంఘిక
10. **ప్రజ్ఞ పతాక స్థాయికి చేరిన యువకుడికి 5 సం.ల మానసిక వయస్సు ఉంది. దీని వల్ల పొందాల్సిన నైపుణ్యాల్లో ఆటంకాలు ఏర్పడుతున్నాయి.. అయితే ఇది?**
    1) అంతర్గత అవయవం అయిన మెదడు పరిమాణంలోని లోపం
    2) మేనరిక వివాహం వల్ల జన్యు వైఫల్యాల కారణంగా ఏర్పడిన పరిణతి లోపం
    3) వికాస దశల్లో జరిగిన అవరోధాలు
    4) పై పరికల్పనలన్నీ సరైనవి కావచ్చు
11. **సైకిల్ తొక్కుతున్న తోటి పిల్లలను చూసి 4 సం.ల శిశువు ఆ పని తాను చేయాలనుకున్నప్పటికి చేయలేకపోవటంలో దాగిన అంశాలు వరుసగా..?**
    1) పరిపక్వత, సంసిద్ధత లోపాలు
    2) పరిపక్వత ఉండి సంసిద్ధత లేదు
    3) పరిపక్వత, సంసిద్ధత రెండూ ఉన్నాయి
    4) సంసిద్ధత ఉంది, కానీ పరిపక్వత లేదు

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1. 4 | 2. 3 | 3. 3 | 4. 3 |
| 5. 3 | 6. 3 | 7. 1 | 8. 1 |
| 9. 4 | 10. 4 | 11. 4 | |

**పంతులు మధుబాబు**
స్కూల్ అసిస్టెంట్
జడ్‌పీహెచ్‌ఎస్
వెలువర్తి, మం.వలిగొండ
యాదాద్రి భువనగిరి జిల్లా
9110307773

